

# నవభూమి
## నల్లగొండ
అనుబంధం
17 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:4
www.epaper.navabhoomi.in


## పోలీస్ సిబ్బంది బాధ్యతగా విధులు
# నిర్వహించాలి
### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**పెన్‌పహాడ్, ఏప్రిల్ 16 :** పోలీస్ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా బుధవారం పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సందర్శించారు. స్టేషన్ రికార్డును, స్టేషన్ పరిసరాలు, వివిధ రకాల నేరాల్లో స్వాధీనం చేసుకోబడిన వాహనాలు, ఫిర్యాదుల నమోదు, ప్రాథమిక దర్యాప్తు మొదలగు అంశాలను పరిశీలించారు. అలాగే సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 ఫిర్యాదులు, పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై త్వరగా స్పందించాలని ఆదేశించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టంగా పని చేయాలన్నారు. గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను ప్రణాళికతో అమలు చేయాలన్నారు, గ్రామ పోలీస్ అధికారులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుగా సమాచారం వచ్చేలా సమాచార వనరులు వృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు సన్నితంగా ఉంటూ పోలీస్ సేవలను అందించాలన్నారు.ఇసుక అక్రమార్కులను బైండోవర్ చేయాలి మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా నిరోధించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి రవాణా చేసే వారిని బైండోవర్ చేయడం, వాహనాలు సీజ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి రవాణా చేసిన కేసుల్లో ఉన్న నిందితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారి కదలికలను నమోదు చేయాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని, సామాజిక అంశాల గురించి వివరించాలని, నేరాలకు పాల్పడితే చట్ట పరిధిలో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని తెలుపాలన్నారు.సమస్యలు సృష్టించే వారిని గుర్తించి వారిలో మార్పు వచ్చేలా చూడాలన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రజల్లో భద్రతా పరమైన చైతన్యం తేవాలన్నారు, కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే ఆశ్రయం ఇవ్వవద్దని, పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామాల్లో ప్రజలు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



## ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్‌కు
# నంది అవార్డు

◆ మిర్యాలగూడ డివిజన్లో మొట్టమొదటి నంది అవార్డు



**మిర్యాలగూడ నవభూమి, (మాడ్గులపల్లి) ఏప్రిల్16:-** వృత్తిని దైవంగా భావిస్తూ గత 25 ఏళ్లుగా నిబద్ధతతో ఫొటో గ్రాఫర్ వృత్తిలో రాణిస్తూ మారుతున్నా కాలానికి అనుగుణంగా ఫోటో గ్రఫీలో సాంకేతికతను అందిపుచ్చుకొని కస్టమర్ల ఆధారభిమనాలను అందుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న నంది అవార్డుకు అర్హత పొందాడు మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన డాక్టర్ మల్లయ్య కుమారుడు బొంగర్ల శ్రీనివాస్. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్న బొంగర్ల శ్రీనివాస్ కు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ కూతురు, సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ వెన్నెల, జూపాల కృష్ణారావు, డాక్టర్ శ్రీనివాసరాజు నంది అవార్డు అందజేశారు. ఈసంద ర్భంగా ఫోటోగ్రాఫర్, నందిఅవార్డు గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ నవమాసాలుమోసి కనిపెంచి విద్యాబుద్ధులు నేర్పించి మంచి నడవడికను నేర్పిన తన తల్లిదండ్రులకు, జీవితకాలం రుణపడి ఉంటానన్నారు. 25 ఏళ్లుగా ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ జీవి తంలో ఒడిదుడుకులు కష్టనస్టాలను చవిచూసి వృత్తినే దైవంగా భావించి అంచలంచెలుగా ఎదుగుతూ నేటికీ కొన్నివేల శు భకార్యాలను తన కెమెరాతో చిత్రీకరించడం జరిగిందన్నారు. ఫోటోగ్రాఫర్ వృత్తిలో నైపుణ్యం, ప్రతిభను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డుకు ఎంపిక చేసి గౌరవించి సన్మానించడం జీవితంలో మరువలేని రోజని అయన అన్నారు. ఇంతటి అరుదైన గౌరవం దక్కడం కోసం నాపై నమ్మకంతో ఇవేంట్స్ ను అప్పగించిన కస్టమర్ దేవుళ్ళకు నందిఅవార్డును అంకితం చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. వెన్నంటి ఉండి ఉన్నతికోసం పరితపించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నంది అవార్డు అందుకున్న శ్రీనివాసును వల్లూరి ఫౌండేషన్ అధినేత శ్రీనివాసరాజు, తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్ పర్సన్ శ్రీ దైవజ్ఞ శర్మ, డాక్టర్ పద్మినిదేవి, రామకృష్ణగౌడ్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు ఆశీర్వదించి అభినందించారు.

## ప్రపంచానికిచాటబోతున్నాం



# చిరుధాన్యాలతో ఆరోగ్యం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలాకుమారి



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 16:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ సంతోషనగర్ కేంద్రం పరిధిలో ఎన్ఎస్పి క్యాంపులో పోషణపక్షం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆదేశానుసారం బుధవారం నిర్వహిచించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపెర్వైజర్ లీలాకుమారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలితంతలు, కిషోరబాలికలు, 6 సంవత్సరాల పిల్లలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ప్రతి రోజు ఆహారంలో మిల్లెట్స్, చిరుధాన్యాలు, ఆకుకూరలు, నువ్వులు, పల్లీలు బెల్లం తీసుకోవాలని, ఇవి తీసుకోవటం వలన రక్తహీనతను నివారించ వచ్చున్నారు, గర్భిణీ 3నెలల నుండి డెలివరీ అయ్యి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు మంచి ఆహారం తీసుకున్నచో బిడ్డ ఎలాంటి అనారోగ్యంకు గురి కాకుండా కాపాడుకోవచ్చున్నారు, వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు ఉండాలని గ్రోత్ పర్యవేక్షణ గురించి అవగాహన కల్పించారు. ప్రసవమైన గంటలోపు ముర్రుపాలు కచ్చితంగా బిడ్డకు ఇవ్వవాలని, 6నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ద్రవాలు ఇవ్వొద్దని, 6నెలల నుండి 24 నెలలవరకు తల్లి పాలు, బాలామృతం, గ్రుడ్డు అదనపు ఆహారం ఇస్తువుండాలని వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లతీఫా సుల్తానా, పద్మావతి, లక్ష్మి, రజిని, స్వరూప. ఆర్పి సుధ పాల్గొన్నారు.

## పోషణ పక్షంలో ఆరోగ్య పరీక్షలు

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 16:-** ఐసిడిఎస్ మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోని రూరల్ సెక్టార్ బండమీదగూడెం సెక్టార్ లో కాల్వపల్లి తండా అంగన్వాడి కేంద్రం పరిధిలో పోషణ పక్షం ఐసిడిఎస్ పిఓ రేఖల మమత ఆదేశానుసారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆరోగ్యసిబ్బందిచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బిపి చెక్ చేసి గర్భిణిలకు బాలింతలకు ఐరన్ ఫోలిక్ఆసిడ్ టాబ్లెట్స్ ఇచారు. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఐరన్ సిరప్ పిల్లలకు ఇచ్చారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని, ఇంటింటికి అంగన్వాడీ బుక్ లో పిల్లలకు ఆరోగ్యకర చిరుదాన్యాలతో స్నాక్స్ తయారు చేసుకొనివచ్చిన ఆహారాన్ని వంటప్రదర్శన ఏర్పాటు చేసి లబ్ధిదారులకు వివరించారు. అంగన్వాడీలో ప్రీస్కూల్, మోడల్ ప్రీస్కూల్ లెర్నింగ్ కార్నర్స్ ను డిస్ప్లే చేశారు. అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ నిర్వహిస్తున్న కృత్యాలు పిల్లలో పెంపొందించే నైపుణ్యాలను గూర్చి ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ ర్యాలీని నిర్వహించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ వి.హేమాదేవి.గ్రామ కార్యదర్శి ఎం.సంతోష అంగన్వాడి టీచర్లు ఎండి.అహ్మది. ఇంద్రపల్లి సైదమ్మ, హెల్పర్ పి.జంకు, ఎఎన్ఎం బి.లక్ష్మి, సిహెచ్ఓ ఎండి.ఫసియొద్దీన్.ఆశ వర్కర్ బి.శ్రీదేవి, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు, మహిళలు, ఇతర మహిళలు పాల్గొన్నారు.



### మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో

# వారసుల పేర్లు నమోదు చేయాలి

- సభ్యత్వ నమోదు ప్రక్రియను అడ్డుకుంటున్న సభ్యులపై చర్యలు తీసుకోవాలి
- మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు
- గుర్తింపు కార్డులు జారీ చేయాలి



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 16:-** మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో వారసుల పేర్లు నమోదు చేయాలని సభ్యులు చింతకాళ్ళ సైదులు, నక్క సైదులు కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్ కోరారు.మిర్యాలగూడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు బుధవారం ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘంలో 246 మంది సభ్యులు ఉన్నారని, చేపల వేటకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నామని తెలిపారు. సంఘంలో కొంతమంది సభ్యులు చనిపోయారని, చనిపోయిన సభ్యుల స్థానంలో వారి వారసుల పేర్లు నమోదు చేయాలని కోరుతూ జనవరి 3, 2025న సహకార సంఘం పాలకవర్గం సమావేశమై చర్చించి అనంతరం సంఘం మినట్స్ బుక్ లో రాసి హాజరైన సభ్యుల ద్వారా వారసులను సభ్యులుగా తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. తీర్మానం కాపీ సభ్యుల వివరాలతో జిల్లా మత్స్యశాఖ అధికారి నల్గొండకు అందజేశామని తెలిపారు. ఈ విషయంపై సహకార సంఘంలో చనిపోయిన వారి స్థానంలో కొత్త సభ్యులు పేర్లు నమోదు చేయాలని, మత్స్యశాఖ గుర్తింపు కార్డులు ఇప్పించేందుకు తగు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు కోరడం జరిగిందన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నల్లచెరువు వద్ద త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యత పరీక్ష నిర్వహించవలసి ఉండగా కొందరు సభ్యులు బంటు సైదులు, గండేల శ్రీను గోపనబోయిన వెంకన్న, పర్షన బోయిన శంకర్ లు హైదరాబాద్ మత్స్యశాఖ కార్యాలయంలో వృత్తి నైపుణ్యత పరీక్ష జరగకుండా తప్పుడు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. గత 20 సంవత్సరాల నుంచి చనిపోయిన వారి స్థానంలో వారసుల పేర్లు నమోదు కాకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని, అలాంటి వారిపై విచారణ జరపాలని, వారసుల పేర్లు నమోదు చేసి మత్స్యశాఖ గుర్తింపు కార్డు జారీ చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని, న్యాయం చేయాలని చింత కాళ్ళ సైదులు, నక్క సైదులు కేసరి వీరప్రసాద్, దుండిగాల రామ్ లు కోరారు. విషయంపై సహకార సంఘ సభ్యులందరూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు వారసుల పేర్ల నమోదు లిస్టును అందజేసి న్యాయం చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ జిల్లా మత్స్యశాఖ ఉన్నత అధికారికి ఫోన్ చేసి వారసుల పేర్లు సభ్యులుగా నమోదు చేసి మత్స్యశాఖ ద్వారా గుర్తింపు కార్డు జారీ చేయాలని కోరగా సానుకూలంగా అధికారి స్పందించారు, అంగీకరించారని అయితే కొంత మంది కావాలని అడ్డు పుల్ల వేస్తున్నారని ఆరోపించారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ
- ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలి
- సిబ్బంది బాధ్యతగా పని చేయాలి
- డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి
- గ్రామ పోలీసు అధికారి ప్రణాళిక ప్రకారం పని చేయాలి

**పెన్పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 16(నవభూమి)** పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సందర్శించారు. స్టేషన్ రికార్డును, స్టేషన్ పరిసరాలు, వివిధ రకాల నేరాల్లో స్వాధీనం చేసుకోబడిన వాహనాలు, ఫిర్యాదుల నమోదు ప్రాథమిక దర్యాప్తు మొదలగు అంశాలను పరిశీలించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఎలాంటి సమస్యలున్నా అధికారులకు తెలపాలని కోరారు. సిబ్బంది ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలి, డయల్ 100 పిర్యాదులు, పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యలపై త్వరగా స్పందించాలి అని ఆదేశించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టంగా పని చేయాలి, గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను ప్రణాళికతో అమలు చేయాలని అన్నారు, గ్రామ పోలీసు అధికారులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుగా సమాచారం వచ్చేలా సమాచార వనరులు వృద్ధి చేసుకోవాలి అన్నారు. ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు సన్నితంగా ఉంటూ పోలీస్ సేవలను అందించాలని ఆదేశించారు. మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను పటిష్టంగా నిరోధించాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి రవాణా చేసే వారిని బైండోవర్ చేయడం, వాహనాలు సీజ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి రవాణా చేసిన కేసుల్లో ఉన్న నిందితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారి కదలికలను నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని సామాజిక అంశాల గురించి వివరించాలని, నేరాలకు పాల్పడితే చట్ట పరిధిలో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని తెలియజేయాలి అన్నారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తించి వారిలో మార్పు వచ్చేలా చూడాలన్నారు. దొంగతనాలు లాంటివి జరగకుండా ప్రజల్లో భద్రత పరమైన చైతన్యం తేవాలి అన్నారు, కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే ఆశ్రయం ఇవ్వవద్దు, పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. %జజ% కెమెరాల ఏర్పాటుకు గ్రామాల్లో ప్రజలు ముందుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట సూర్యాపేట రూరల్ %జ×% రాజశేఖర్, స్థానిక %ూ×% గోపికృష్ణ, సిబ్బంది ఉన్నారు.



# నందిపాటి అరుణకు నివాళులు అర్పించిన ఎస్ కే యాకోబ్

### ప్రభుత్వం జీఓ ప్రకారం ఆయలకు 2 లక్షల ఎక్స్గేషియా ఇవ్వాలి: సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే యాకోబ్



**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామములో అంగన్వాడి ఆయా నందిపాటి అరుణ వయసు 48 సంవత్సరములు మొన్న వడదెబ్బతో హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం కోసం చనిపోయినట్లు సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ తెలిపారు అరుణ ఉపాధ్యాయునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రభుత్వ జీవో ప్రకారంగా ఆయాలకు రెండు లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని యాకూబ్ కోరారు కుటుంబంలో ఒకరికి ఐసిడిసి డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దోసపాటి భిక్షం సిఐటియు నాయకులు నందిపాటి మల్లయ్య వెంకన్న హుస్సేన్ రాములు వీరయ్య మైసయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రీ స్కూల్ విద్యపై అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్లు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 16:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం కింద అంగన్వాడిలు, ప్రీస్కూల్ పై బుధవారం అవగాహన కల్పించారు. ఈదులగూడెం విద్యానగర్, హౌసింగ్ బోర్డు, గాంధీనగర్ సెక్టార్ నుండి పిపోపాసులదిబ్బలో పరిశుభ్రతపై స్థానికంగా ఉన్న సమభవన సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ ఏడాది నుండి అంగన్వాడిలలో ప్రీ స్కూల్ విద్య అందించనున్నంది పిల్లలను చేర్పించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి, నర్మద, చిన్నమ్మ, లతా, తుడి అరుణ, హెల్పర్లు జి.లక్ష్మి, విజయలక్ష్మి లక్ష్మీకాంతం ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు





### మధ్య భారత ఆదివాసీలపై హత్యాకాండను నిరసిస్తూ

# 19న నల్లగొండలో సదస్సు

◆ **కరపత్రాలను ఆవిష్కరించిన ప్రజాసంఘాల నేతలు**



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 16:-** మధ్య భారతదేశంలో ఆదివాసులపై హత్యాకాండను నిరసిస్తూ నల్లగొండ పట్టణంలో ఈ నెల 19న ఉమ్మడి ఆదివాసుల హక్కుల పోరాట సంఘీభావ సమితి ఆధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమితి సభ్యులు కోరారు. బుధవారం మిర్యాలగూడలో మానవహక్కుల వేదిక నాయకులు పి.సుబ్బారావు అధ్వర్యంలో ఆయనింట్లో సదస్సు కరపత్రాల ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, ఆదర్శాలు సంక్షోభంలో పడి పోయాయని, ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి పోయిందని వారన్నారు. మధ్య భారతంలో 18 రకాల ఖనిజ సంపద ఉన్నదని బడా కార్పొరేట్ సంస్థలకు కట్ట బెట్టేందుకు ఆదివాసీలపై హింసాకాండను ప్రోత్సహిస్తూ తరుముతున్నారని వారు ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అండతో ఛత్తీస్గఢ్ సీఎం హత్యాకాండను కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. దీన్ని ఖండిస్తున్నా మేధావి వర్గంపై తీవ్ర ఒత్తిడీ, అక్రమ అరెస్టులు చేస్తున్నారని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలని సుబ్బారావు అన్నారు. కార్యక్రమంలో సమితి కో ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, డిటిఎఫ్ నాయకులు వై.బిక్షమయ్య, డి.గణేశ్, ముస్లిం విద్యావంతుల వేదిక నాయకులు మౌజం హుస్సేన్, ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు బి.రామయ్యలున్నారు.

### పోచంపల్లి ఇక్కత్ కళ గొప్పతనాన్ని

# ప్రపంచానికిచాటబోతున్నాం

◆ **తెలంగాణ టూరిజం అండ్ కల్చర్ డైరెక్టర్ స్మిత సబర్వాల్**

◆ **మే 15న మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ ఇక్కత్ వస్త్రాల ర్యాంప్ వాక్**



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 16** పోచంపల్లి ఇక్కత్ వస్త్ర కళ కు మరోసారి ప్రపంచ వేదిక ద్వారా గొప్పతనాన్ని చాటబోతున్నామని తెలంగాణ టూరిజం అండ్ కల్చర్ డైరెక్టర్ స్మిత సబర్వాల్ ఐఏఎస్ అన్నారు.పురపాలక కేంద్రంలో బుధవారం స్థానిక టూరిజం పార్కులో మే 15న ప్రపంచ అందాల పోటీలో భాగంగా నిర్వహించనున్న ఇక్కత్ ర్యాంప్ వాక్ ను పోచంపల్లి లో ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ఏర్పాట్ల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా టూరిజం పార్క్ లోని చేనేత మ్యూజియం, చేనేత మొగ్గలతో పాటు కార్మికుల చేస్తున్న పనితీరును పరిశీలించారు అనంతరం తయారీ విధానాన్ని ఆమె వారితో అడిగి తెలుసుకున్నారు, అనంతరం పోచంపల్లికి సంబంధించిన డాక్యుమెంటరీని ఆమె తిలకించారు . అనంతరం హంపి థియేటర్, స్వాగతం బోర్డులు, ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీల తెలంగాణలో నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనుందని ఆమె తెలిపారు. అందులో భాగంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికి పరిచయం చెయ్యాలను సంకల్పంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. కాగా వారసత్వ సంపదగా ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకొని ఎన్నో అద్భుత వస్త్ర కళ రూపొందిస్తూ కార్మికులు మరింత ప్రాచుర్యం కల్పించాలని సంకల్పంతో ర్యాంప్ వాక్ ను ఏర్పాటు చేయనున్నామని ఆమె అన్నారు కాగా 140 దేశాల నుండి ఈ అందాల పోటీలో పాల్గొంటున్న సందర్భంగా కనీసం 40 దేశాలకు చెందిన అందాల పోటీ దారులు పాల్గొనున్నరని ఆమె తెలిపారు. ప పోచంపల్లి వస్త్ర కళా తయారీ వస్త్ర నైపుణ్యాన్ని వారికి పరిచయం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె అన్నారు. మే 15న నిర్వహించే ఈ ప్రదర్శనలో భాగంగా సాంప్రదాయ చేనేత వస్త్ర కళాకారులను వారికి పరిచయం చేయడంతో పాటు, చేనేత వస్త్రాలు రూపొందించిన కళాకారులతోనే రాంప్ వాక్ను ఏర్పాటు చేయాలని ప్రణాళికల రూపొందిస్తున్నామని ఆమె అన్నారు. మేలో విపరీతమైన ఎండలు ఉన్న నేపథ్యంలో కార్యక్రమాన్ని 15 సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు నిర్వహించే ఏర్పాట్లను చేస్తున్నామని ఆమె తెలిపారు. దానికి అనుగుణంగా హరిత టూరిజం లో పూర్తిస్థాయి ఏర్పాట్ల చేస్తున్నానని దానికి అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. ఇక్కడ వివిధ స్టాళ్లతో పాటు మొగ్గాల ప్రదర్శన ఏర్పాటు చేయబోతున్నామని ఆమె అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం వస్త్రకళ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాట్టడమేమని దానికి అనుగుణంగా ప్రభుత్వం అన్ని విధంగాలుగా ఏర్పాట్లు చేస్తుందని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఓ ఎస్ డి విజయ్, టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాస, ఇన్చార్జి తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు







# లిఫ్ట్ ఇరిగేషన్‌లో పాత సిబ్బందినే కొనసాగించాలి: ములకలపల్లి రాములు



**గరిడేపల్లి నవభూమి:** ( వెలిదండ ) నాగార్జునసాగర్ ఎడమకాలపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ లో గత 30 40 సంవత్సరాల నుంచి పని చేస్తున్న సిబ్బందిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు బుధవారం వెలిదండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి కష్టపడి పనిచేసిన సిబ్బందిని పక్కకు పడేసి ఏజెన్సీ పేరుతో కొత్త సిబ్బంది నియమించడం అన్యాయమని ఆయన విమర్శించారు గత 40 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్లలో అనేక అనుభవాలు ఘటించిన పాత సిబ్బంది రైతులకు అండగా ఉంటూ కష్టపడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వాహంలో బాధ్యత వహించిన వారిని కాదని కొత్తవారిని నియమించడం ప్రభుత్వానికి తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ పరిశీలన చేసి కొత్తగా ఎంపిక చేసిన ఏజెన్సీని రద్దుచేసి పాతవారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ యొక్క సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమట్ల వెంకటేశ్వరరావు రైతు సంఘం గరిడేపల్లి మండల కార్యదర్శి యానాల సోమయ్య రైతు సంఘం నాయకులు అంబటి బిక్షమయ్య అంబటి వెంకటయ్య కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు నారాయణ వెంకటయ్య కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జనార్దన్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన స్నేహితులు



**పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 16(నవభూమి)** మండల పరిధిలోని సింగరేడ్డి పాలెం గ్రామానికి చెందిన గుణగంటి జనార్ధన్ ఈనెల 6వ తేదీన ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వారి స్నేహితులు జిల్లా పరిషత్ హై స్కూల్ అనంతా రం 2002-2003 బ్యాచ్ చెందిన స్నేహితులు వారు వారికి తోచిన సహాయం అందరి వద్ద వసూలు చేసి మొత్తం రూపాయలు 32000 వారి పిల్లల పేరు మీద పోస్టల్ ఖాతా నందు ఫిక్సడ్ డిపాజిట్ చేసినారు అంతే కాకుండా వారి పిల్లలకు భవిష్యత్తులో చదువు పరంగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారులి ఈ కార్యక్రమంలో గోగుల నాగరాజు షైక్ ముజిబ్ సామా సైదిరెడ్డి షైక్ జానీపాషా. మున్నా సైదులు. బోడ సంధ్య. షైక్ బేగం దంతలా శైలజ. బోడిశెట్టి వెంక్కన్న. సామ మాధవరెడ్డి. శంకర్. శుబ్బారెడ్డి. నాగయ్య. కవిత.. వీరయ్య. తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**చిట్యాల, ఏప్రిల్ 16 :** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. బుధవారం చిట్యాలలోని లక్ష్మీ గార్డెన్స్ లో జరిగిన సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ తన ప్రాణాలను ఎదురొడ్డి, పోరాటాలు చేసి సాధించిన తెలంగాణను 10 సంవత్సరాలు అహర్నిశలు కష్టపడి అభివృద్ధి పథంలో నడిపించాడని, కానీ కాంగ్రెస్ 16 నెలల పాలనలో అన్ని రంగాల్లో అదోగతి పాలుజేసిందన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాల అమల్లో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు.వచ్చేది మన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులు, అక్రమ కేసులకు కార్యకర్తలు భయపడవద్దని, మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమేనని ధైర్యంగా ఉండాలన్నారు.

# సన్నబియ్యంతో సహా పంక్తి భోజనం



**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి .మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాందిమియా. దళితవాడలో సన్నబియ్యంతో సహపంక్తి భోజనం కార్యక్రమాన్ని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేస్తూ ఈరోజు కీతవారిగూడెం లో ఈ కార్యక్రమాన్ని నకరికంటి రోషమ్మ ఇంట్లో వారితో సహబంతి భోజనాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటి చైర్మన్ పెండెం శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మూల గుండ్ల. సీతారామరెడ్డి . గుండు రామంజి .మాజీ ఎంపీటీసీలు బాల్తూరి సందీప్ .పాకాల పరమేష్. బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కడప దేవదానం. కత్తి సైదులు కృష్ణారెడ్డి .పాలేలి ముత్తయ్య. షేక్ మీరా .బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివ రెడ్డిగూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## చెక్కులను అందిస్తున్న కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 16** భూధాన్ పోచంపల్లి మండలంలోని శివ రెడ్డిగూడెం గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన వారాల లింగారెడ్డి కి 24 వేల రూపాయలు, పిల్లి రాజు యాదవ్ కు 30 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా అట్టి చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రామకృష్ణారెడ్డి బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ప్రజలకు వరంగా మారిందని అన్నారు. గతంలో ఐదు లక్షల రూపాయలు ఉన్న పథకం పది లక్షల రూపాయలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న వారికి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నారి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులుచిలుకల శివ, తదితరులు ఉన్నారు.

# చిన్ననాటి మిత్రురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన గండెల శేషమ్మ అనే మిత్రురాలు కొంత కాలం క్రితం ప్రమాదపుశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చామకూరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో 2006- 2008 ఇంటర్ మిత్రులు వారి కుటుంబ సభ్యులకు 8000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అంజి గౌడ్ మాట్లాడుతూ స్నేహం అనేది చదువు వరకే ఆగిపోవద్దన్నారు. కష్ట నష్టాల్లో కూడా స్నేహ బంధాన్ని విడోదన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు అరవింద్,బత్తిని విజయ్,ఉపేందర్,సూబాద్రా, జనార్ధన్ ,నర్సింహ రావు,మంగ సైదులు,సునీల్ తదితరులు పాల్గొన్నారు%

# మే 15వరకు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు

## పశుసంవర్ధకశాఖ ఎడి శంకర్ రావు





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 16:-** మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ డివిజన్ పరిధిలో ఈ నెల 16 నుండి మే 15 వరకు అన్ని గ్రామాలలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు మిర్యాలగూడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు తెలిపారు. మిర్యాలగూడ మండలంలోనీ సుబ్బారెడ్డి గూడెం, పట్టణంలోని రాంనగర్ బంధం, ఏడుకోట్లతండాలలో పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో సుమారు 614 పశు వులకు టీకాలు వేసారని ఆలగడప, తుంగపాడు వైద్యాధికారులు డాక్టర్ నాయిని దుర్గారమాదేవి, డాక్టర్ చింత జ్ఞానేశ్వర్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో జెవిఓలు ఎండి.జానీ పాషా, కృష్ణ ఎల్ఎస్ఎలు శ్రీకాంత్, సుభానా, రమ్య ,నాగేందర్, నాగరాజు ఓఎస్ నరసయ్య, నారాయణ శ్రీను, ప్రభాకర్, సందీప్, విజయేందర్, అశోక్, హరి పాల్గొన్నారు.

# తెలుగు నాటక రంగానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**మఠంపల్లి, ఏప్రిల్ 16 :** తెలుగు నాటకాలు క్రమంగా తెరమరుగవుతున్నాయని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికైనా ప్రభుత్వాలు తెలుగు నాటక రంగాలను చేరదీసి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి గుర్తింపు తీసుకురావాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ కళాకారుల సంఘం అధ్యక్షుడు బోనగిరి ప్రకాశ్‌బాబు కోరారు. తెలంగాణ నాటక రంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని కళాకారుల భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నవయుగ తెలుగు నాటక ప్రయుక్త, కవి, రచయిత, పంతులు డాక్టర్ కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకుని నటరాజస్వామికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నాటక రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు.వీధి నాటకాలు, సాంఘిక, పౌరాణిక నాటకాలపై కూడా ప్రజలు ఆసక్తిని చూపుతున్నారని, ఈ నాటకాలను ప్రదర్శించేందుకు యువతతో పాటు పెద్దలు కూడా ఉత్సాహం చూపుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నాటకాలకు క్రేజ్ పెరిగిందని, కొందరు యువకులు, పెద్దలు శిక్షణ తీసుకుని మరీ వివిధ పాత్రలు, సన్నివేశాలు నటించి గ్రామస్తులను ఆకట్టుకుంటున్నట్లు చెప్పారు. నాటకాలను ప్రోత్సహించి, కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడు భద్రంరాజు వెంకట రామారావు, సీనియర్ కళాకారులు బత్తిని ధర్మ గౌడ్, షేక్ సైదులు, బొమ్మనబోయిన వెంకట శివ, చిన్నపొంగు విజయ్, జాల కిరణ్ యాదవ్, బొజ్జ సైదులు, రాజు, మామిడి వీరస్వామి, చింతకాయల శ్రీనివాస్ యాదవ్, మల్లెబోయిన గోపయ్య, జూలు వెంకటేశ్వర్లు, యామారపు పకీర, రామలింగయ్య, కళాకారులు, నాయకులు పాల్గొన్నారు.

